# అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న నటుడు శ్రీకాంత్

**రాజోలు,మేజర్‌న్యూస్ :** ప్రముఖ నటులు శ్రీకాంత్ అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామిని గురువారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.




సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,14 మార్చి 2025



## మార్చి 15 నుంచి ఇంటింటికీ తిరిగి గృహ లబ్దిదారుల్లో

# అవగాహన కల్పించాలి

- జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో 27,441 మంది లబ్దిదారులు గుర్తింపు
- పిఎంఏవై గ్రామీణ, అర్బన్ 1.0 పథకం కింద కాకుండా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రత్యేక గ్రాంట్
- గృహ నిర్మాణ పురోగతి మేరకు 4 దశల్లో ఆర్ధిక సహాయం విడుదల చెయ్యాలి –జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో అసంపూర్తిగా నిర్మాణ దశలో ఉన్న ఎస్‌సి,బిసి, ఎస్‌టి గృహ లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పూర్తి చెయ్యడంకోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో మూడు దశల్లో ఆర్ధిక సహాయం అందించేయ్యనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా,డివిజన్, మండల క్షేత్ర స్థాయి, మండల ప్రత్యేక అధికారులతో గృహ నిర్మాణాల అదనపు ఆర్ధిక సహాయం విడుదల చెయడంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలలో భాగంగా పీఎం ఎవై గ్రామీణ, పట్టణ 1.0 పథకం కు అదనంగా గ్రాంట్ రూపంలో ఎస్‌సి,బిసిలకు రూ.50 వేలు చొప్పున, ఎస్‌టిలకి రూ.75,పిజిటీ గ్రూప్‌లకి రూ.లక్ష చొప్పున ఆర్ధిక సహాయం అందచేస్తున్నట్లు తెలియ చేశారు.ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి నిధుల విడుదల చెయ్యడంలో నాలుగు దశల్లో ఆర్ధిక సహాయం విడుదల చెయ్యాలి అని పేర్కొన్నారు. తొలి, రెండవ దశల్లో రూ 15 వేలు చొప్పున, మూడు నాలుగు దశల్లో రూ.10 వేలు చొప్పున నిధులను లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని ఆదేశించారు. లబ్దిదారులలో అవగాహన కల్పించే చర్యలలో స్ధానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రజలతో మమేకం అవ్వాలని

- తరువాయి 2లో..



## నేడు జనసేన

# ఆవిర్భావ సభ

## -ఏర్పాట్లు పూర్తి

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ శుక్రవారం చిత్రాడ గ్రామంలో జరుగనున్నాయి. పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు నాలుగు లక్షల మంది దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తారని అంచనా వేసి ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు.సభకు వచ్చే పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలకు భోజన,వైద్య సేవలు అందించేందుకు విభాగాల వారీగా బాధ్యులను నియమించారు. సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ గ్రామంలో జరుగనున్నందున

- తరువాయి 2లో..

## మండల సమస్యలపై

# కలెక్టర్‌కి వినతి

### - ప్రజల సమస్యలకు కొరకు కృషి చేస్తున్న టీడీపీ నాయకులు





**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ తనమిత్ర బృందంతో కలిసి అల్లూరి జిల్లా ఇంచార్జి గుమ్మడి సంధ్య రాణిని గురువారం కలిసి మండలంలో వున్న సమస్యలను ఆమెకు తెలియపరచడం జరిగింది. ఆమె వెంటనే స్పందించడం జరిగింది. అనంతరం పాడేరు జిల్లా కలెక్టర్‌కి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్‌ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని అందచేశారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎటపాక మండల సమస్యలపై అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ నాయకత్వంలో టీడీపీ నాయకులు

- తరువాయి 2లో..

## 15న ప్రతి గ్రామంలో

# స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర జరగాలి

### - జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈ నెల 15వ తేదీన ప్రతీ గ్రామ,వార్డుసచివాలయాల పరిధిలో స్వచ్ఛంద్రా – స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలని కాకినాడజిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచిజిల్లా అధికారు లు, రెవిన్యూ అధికారులు,మండలఅభివృద్ధి అధికారులతో కలెక్టర్ టేలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్‌నందు స్వచ్ఛంద్రా కార్యక్రమాల వివరాలను నమోదుచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్దఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుంద న్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయ న్నారు. ఈనెల 15వతేదీన జిల్లా వ్యాప్తంగా ఈకార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల భాగస్వామ్యం తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు,ఆర్టీసీబస్టాండ్, కూర గాయలు మార్కెట్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన

- తరువాయి 2లో..

# ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఫైలేరి యా వ్యాధిగ్రస్తులకు ఐదు రకాల వస్తువులతో కూడిన కిట్లు పంపిణీ చేసినట్లు సబ్ యూనిట్ అధికారి వి.పెద్దిరాజు తెలిపారు. గురువారం కామయ్యపాలెం, జీలుగుమిల్లి పీహెచ్‌సి వైద్య అధికారులు డాక్టర్ హేమలత,డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో ఆయా పీహెచ్ సిల పరిధిలో ఉన్న ఐదుగురు ఫైలేరియా వ్యాధిగ్రస్తుల ఇళ్లకు వెళ్లివ్యాధిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఫైలేరియా వ్యాధి ఉన్న ప్రతి ఒక్కరు ప్రతిరోజు టబ్బులో వేడి నీరు పోసి దానిలో ఫైలేరియా ఉన్న కాలుని ఉంచి వేడి నీటితో శుభ్రం చేసుకుని మెత్తటి టవలతో శుభ్రంగా తుడిచి డాక్టర్లు ఇచ్చిన మందులను వాడటం వలన ఫైలేరియా వ్యాధి అదుపులో ఉంటుందని అవగాహన కల్పించారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఒక టబ్బు, టవల్, మగ్గు, డెటాల్ సోప్, ఆయింట్మెంట్ మందులను ఉచితంగా అందజేశారు.

ప్రతినెల వైద్యులు అందించే మందులను విధిగా వాడుతూ వైద్యులు సలహాలను పాటిస్తే వ్యాధి తీవ్రత తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరోజినీ, హెచ్ వి. జోగమ్మ, నాగరత్నం, హెల్త్ అసిస్టెంట్ కే ప్రసాద్, వెంకటేశ్వరరావు, వసంతరావు, బాలాజీ, రవీంద్ర, సుబ్బలక్ష్మి, ఆశ వర్కర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు భారీ సంఖ్యలో హాజరావ్వాలని జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పిలుపు



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు జగ్గంపేట నుంచి భారీ సంఖ్యలో హాజరవ్వాలని జనసేన ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజకవర్గం కోర్డినేటర్లు గాంధీ, శ్యాంసుధాకర్ గారు మరియు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పిలుపు నిచ్చారు.

జగ్గంపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాలు తిరిగి ప్రజల్ని ఆహ్వానిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాందీవు, వెంకన్నబాబు, కనకరాజు,సద్గురుమూర్తి, మాదారపు వీరబాబు,పితాని వీరబాబు, ఇతరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న మున్సిపల్ ఆశీలు వేలంపాట



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో ఈ నెల 17వ తేదిన మున్సిపల్ మార్కెట్ ఆశీలు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో భాగంగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ మున్సిపల్ కార్యాలయం నందు ఉదయం 10.30 గంటలకు ఆశీల వేలంపాట మున్సిపల్ అధికారుల సమక్షంలో నిర్వహించబడునని తెలిపారు.

## గుండుగొలను వంతెన నిర్మాణం పూర్తి చేయండి మహాప్రభో

**– వంతెన సాధన కమిటీ కన్వీనర్ సుమన్ బాబు డిమాండ్**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** గత మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్న గుండుగొలను వం తెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని గుండుగొలను వంతెన సాధన కమిటీ కన్వీనర్ టి సుమన్ బాబు డిమాండ్ చేసారు. గురువారం గుండుగొలను గ్రామంలో ఆయన మాట్లాడుతూ వంతెన నిర్మాణం జాప్యం అవడానికి కారణమైన కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టేలా కలెక్టర్ ,ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిర్మాణం ఆలస్యం కావడంతో ఇప్పటి వరకు 23 మంది తీవ్రంగా గాయపడి,నలుగురు మృతికి కారణమైన కాంటాక్టర్‌కు తక్షణమే డిస్మిస్ చేయాలని వాస్తవానికి 6 నెలల్లోనే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని నిభందనలు ఉన్నప్పటికి తీవ్ర నిర్లక్ష్యం చేసారని పేర్కొన్నారు. అన్ని అడ్డంకులనూ దాటి స్లాబ్ వేయటానికి సిద్ధంగా ఉన్నా కేంద్ర జల రవాణా శాఖ అనుమతులు నిరాకరణ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని తక్షణమే అనుమతులు ఇచ్చి వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సుమన్ బాబు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## 15న ప్రతి గ్రామంలో స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర జరగాలి

మొదటిపేజి తరువాయి

కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి, ప్రజలకు కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి చెరువులను ఈ కార్యక్రమంతో పరిశుభ్రపరచాలన్నారు. పర్యావర ణానికి హాని లేని వస్తువులను మాత్రమే ప్రజలు వినియోగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో పొందు పరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు.శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మండల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** 10వ తరగతి పరిక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎంసి చైర్మన్ జి.నాగరాజు,వైస్ చైర్మన్ డి.లలిత అన్నారు. మండలంలోని నాగిరెడ్డిగూడెం బాలికల పాఠశాల్లో గురువారం ప్రిన్సిపాల్ ఎం. బ్రాహ్మణేశ్వరమ్మ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులు 81 మందికి ఎస్ఎంసి కమిటీ ఆధ్వర్యంలో405 పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత ఏడాది కంటే ట్రిపుల్ ఐటీలో ఎక్కువ సీట్లు సాధించే విధంగా కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, రజని,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మార్చి 15 నుంచి ఇంటింటికీ తిరిగి గృహా లబ్దిదారుల్లో అవగాహన కల్పించాలి

మొదటిపేజి తరువాయి

కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. లబ్దిదారులు గుర్తింపు విధానంలో కుల ధృవీకరణ తప్పనిసరి అని పేర్కొన్నారు. తాజా కుల ధృవీకరణ పత్రం ను నిర్ధారణ చేసుకుని మాత్రమే లబ్దిదారులు గుర్తింపు ఉండాలని ఇందుకు , డిజిటల్ సర్టిఫికెట్ ను ఆన్లైన్‌లో అప్లోడ్ చెయ్యడం ముఖ్యం అన్నారు.

ఈ దశలో నిర్మాణాలు చేపట్టే వారి కోసం కొత్త మాడ్యూల్ అనుసరించి డేటా ఎంట్రీ చెయ్యాల్సి ఉంటుందనీ జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు.సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు , హౌసింగ్ ఏఈ ,డిఈ,ఈఈలు నిర్మాణ దశల పురోగతిని అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ అధికారి/ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షణచెయ్యడంజరుగుతుందని పేర్కొన్నారు. స్టేజ్ కన్వర్షన్‌కు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి మాత్రమే నిర్ధారణ చేయాలన్నారు.

ఇంధ్దసందర్శన, కులధృవీకరణ,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవడంపై ప్రత్యేకఅధికారులు దృష్టికేంద్రీకరిం చాలని ఆదేశించారు. గృహ నిర్మాణంలో టాయిలెట్స్, సోప్ పిట్స్ నిర్మాణం చేపట్టడం ముఖ్యం అన్నారు. ఫీల్డ్ విజిట్ సందర్భంలో తప్పనిసరిగా ఫోటో క్యాప్చర్ చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి ఎస్. భాస్కర్ రెడ్డి, డ్వామా పిడి ఎ. నాగమల్లేశ్వర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ బివి గిరి, జిల్లా పశు సంవార్ధక అధికారి కే. శ్రీనివాస రావు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నేడు జనసేన ఆవిర్భావ సభ

మొదటిపేజి తరువాయి

పోలీసులు భద్రతా చర్యలలో భాగంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. ఇప్పటికే జనసేన మంత్రులు మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గత నాలుగు రోజులుగా కాకినాడలో మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది.

శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం నుంచి నేరుగా సభా ప్రాంగణానికి చేరుకుంటారు.ప్రజలఉద్దేశించి ప్రసంగిస్తారు.అనంతరం కాకినాడ జేఎన్టీయూ అతిథి గృహంలో బస చేసి శనివారం ఉదయం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా మంగళగిరి వెడతారు.కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ అధికారం పంచుకున్నందున ఆవిర్భావ సభ ప్రాధాన్యత సంతరించుకుంది. సభకు హాజరయ్యే వాళ్ళకు కనిపించేలా పలు స్క్రీన్లను బారీ స్థాయిలో ఏర్పాటు చేశారు.

## మండల సమస్యలపై కలెక్టర్‌కి వినతి

మొదటిపేజి తరువాయి

జిల్లా ఇంచార్జి గుమ్మడి సంధ్య రాణి కలిసి దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది. ఆమె వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కి ఈ సమస్యల గురించి చెప్పడం జరిగింది.

అనంతరం పాడేరు జిల్లా కలెక్టర్‌కి ఎటపాక పంచాయతీలో పరిధిలో వున్న రాజుపేట, పురుషోత్త పట్నం, శ్రీ రామ్ నగర్ కాలనీలలో గల విద్యుత్ సమస్య, మండలంలో వున్న గ్రామీణ రహదారుల సమస్య, త్రాగు నీటి సమస్య, గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు, మోటార్ ల సమస్య, చదువుకొనే విద్యార్థుల కొరకు పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు, వైద్య సౌకర్యం, మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పోస్టులను భర్తీ చేయాలి ఇలా పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి ఆ సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కి దుశ్శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముప్పా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ముంపు మండలాల ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అని, గత ప్రభుత్వంలో అభివృద్ధి శున్యం అని, మండలంలో ప్రజలు పడుతున్న సమస్యలను జిల్లా ఇంచార్జి సంధ్య రాణికి, జిల్లా కలెక్టర్‌కి తెలియపరచడం జరిగిందని, వారు వెంటనే స్పందించడం జరిగిందని, వారికి మండల ప్రజల తరపున, టిడిపి నాయకుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ముంపు మండలాల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్న ముప్పా శ్రీనివాస్ మిత్ర బృందానికి మండల ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడేటి రవికుమార్, ఎటపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పసుపు లేటి రాంబాబు, తోట రమేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు







కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ : వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగులో రచించిన మొట్టమొదటి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ ప్రసిద్ధికెక్కిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ రూరల్ మండలం స్థానిక బోట్ క్లబ్ వద్ద గల ఆమె విగ్రహానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ, అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాలివాహన సంఘం ప్రతినిధులు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ 15వ శతాబ్దంలో సమాజంలోని అసమానతులను సైతం ఎదిరించిన వీర వనిత మొల్లమాంబ అని పేర్కొన్నారు. పండితులకే కాకుండా పామరులకు అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి మొల్లమాంబ గొప్ప దార్శనికురాలని జేసీ కొనియాడారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ మొల్లమాంబ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమం, శాలివాహన సంఘం ఏర్పాటు చేసిన మొల్ల జయంతి వేడుకల్లో భాగంగా కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మొల్ల తనలోని కవితా చాతుర్యంతో ఐదు రోజుల్లోనే రామాయణాన్ని రచించి తెలుగులో మొదటి కవిత్రిగా ఘనత సాధించారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి మహానుభావుల చేసిన సేవాలను నేటి తరానికి తెలిసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా చేయడం గొప్ప శుభ పరిణామం అని ఆయన తెలిపారు. శాలివాహన సంఘం వారికి ఏ ఇబ్బంది వచ్చినా తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానాని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని కె.లిల్లీ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి డీ.నాగార్జున, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, శాలివాహన సంఘం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల అందజేత



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త నారాయణం మురళి రూ.1,20,000 విలువగల సీసీ కెమెరాలు కాకినాడ జిల్లా పోలీస్ శాఖకు బహూకరించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ కృతజ్ఞతలు తెలిపారు. సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్యారావు పేటకు చెందిన ఎస్సీఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణం మురళి రూ.1,20,000లు విలువగల సీసీ కెమెరాలు మరియు ఇతర సాంకేతిక పరికరములను ఎస్డీపివో కాకినాడ ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్., సర్పవరం సిఐ బి.పెద్దిరాజు సమక్షంలో జిల్లా ఎస్పీకి అందించారు. వీటిలో సిసి కెమెరాలు-12, ఆప్టికల్ ఫైబర్ కేబుల్-2000 మీటర్లు, నెట్వర్క్ స్విచ్స్-3, 16 ఛానల్ నెట్వర్క్ వీడియో రికార్డర్ (ఎన్‌విఆర్)-1, 4 టిబి హార్డ్ డిస్క్-1 కలిగి ఉన్నాయి. వీటిని బహుకరించినందుకు ఎస్సీఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణం మురళిని ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సర్పవరం పెద్దిరాజు, ఎస్సీఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈడీ ఎన్.శిశిర్, హెచ్ఆర్‌పిఎస్సెన్ మూర్తిలు వారితోపాటు ఉన్నారు.

# 010 పద్దు అమలుకు కృషి చేస్తా

**- మంత్రి నాదెండ్ల మనోహర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పూర్వ సభాపతి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని మరియు ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ని తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పింఛనుదారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సలాది సాయి సత్య నారాయణ మరియు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగ సంఘ పూర్వ ప్రాంతీయ కార్యదర్శి, ప్రస్తుత గాంధీనగర్ బ్రాంచ్ లైబ్రరీ గ్రేడ్-2 లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు లు కలిసి శుభాకాంక్షలు తెలియచేయడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పింఛనుదారులకు 010 పద్దు ద్వారా జీతములు, పింఛన్లు మంజూరు చేయాలని కోరడమైనది. మంత్రి నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించి, 010 పద్దు అమలుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామన్నారు.

# పేదలకు కళ్ళజోళ్ళు, బట్టలు పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ హాల్లో బాదం బాలకృష్ణ కళ్ళజోళ్ళు, బట్టల ప్రాజెక్టు ద్వారా సుమారు 90 మంది పేదలకు కళ్ళజోళ్ళు బట్టలను లయన్స్ సెంటర్ నేషనల్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మెట్ట రాధా సరస్వతి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్ట రాధా మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా గత 12 ఏళ్ళుగా కొన్ని వేలమంది లబ్ధిదారుల సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. తన భర్త డాక్టర్ మెట్ట వెంకటేష్ ప్రాజెక్టుకు మూడేళ్ల నుంచి నెలకు 5వేలు చొప్పున అందిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ చైర్మన్ జివిఎల్‌జగన్నాథరావుఅధ్యక్షత వహించగా డి.రావ ఎసుబ్రహ్మణ్యం, పులవర్తి కుమార్, శ్రీనివాస్, జరీనా,కళ్ళజోళ్ళ, బట్టల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 35 నుండి 40 ఏళ్ళ వయసు ఉన్న ప్రతి ఒక్కరూ గ్లకోమా పరీక్ష చేయించుకోవాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జాతీయ అంధత్వ దృష్టి లోప నివారణ కార్యక్రమం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు ఈ నెల 9 నుండి 15వ తేదీ వరకు యూనిటింగ్ ఫర్ ఎ గ్లకోమా ఫ్రీ వరల్డ్ ఇతివృత్తంతో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ హేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్లకోమా అనేది కళ్ళకు సంబంధించిన వ్యాధి, కంటిలోపల పీడనము పెరిగి కంటి నరాన్ని చచ్చుబడిపోయేటట్లు చేస్తుందన్నారు. తద్వారా నెమ్మదిగా కనుచూపు తగ్గిపోతుంది. గ్లకోమా ప్రారంభదశలో ఎటువంటి లక్షణాలు కనపడకపోవచ్చునన్నారు. ప్రాథమిక దశలో గ్లకోమా 40 ఏళ్ళకు పైబడిన వ్యక్తులు తరచుగా కంటి అద్దాలు మార్చవలసిరావడం, వెలుతురు చుట్టూ రంగుల వలయం కనపడటం జరుగుతుందన్నారు. తరచుగా తల నొప్పితో పాటుగా కంటి ఎరుపు, వాంతులు, కనుగ్రుడ్డు నొప్పి కలిగి ఉండడం జరుగుతుందన్నారు. 35 నుండి 40 ఏళ్ళ వయసు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఇంతకు పూర్వం కనుగ్రుడ్డుపై గాయం తగిలినవారు స్టెరాయిడ్ మందులు అధికముగా వాడేవారు ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. షుగరు, బి.పి. వ్యాధిగ్రస్తులు రక్తసంబంధీకులలో ఎవరైనా గ్లకోమా వ్యాధితో బాధపడు చున్నట్లయితే ఆ కుటుంబంలోని ప్రతీ ఒక్కరు గ్లకోమా పరీక్ష చేయించుకోవాలన్నారు. ఏరియా ఆసుపత్రి (గవర్నమెంట్ హాస్పటల్) అమలాపురం నందు కంటి పరీక్షలు ఉచితముగా చేయబడునని ప్రజలందరూ ఈ సదావకాశమును సద్వినియోగపర్చుకోవాలని ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి ఉబలంకకు చెందిన మేడపాటి అశ్వినిరెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,01,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# రైతులు మోసపోకుండా జీడి పిక్కలు కొనుగోలు





– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో జీడిపిక్కల రైతులు దళారుల దగ్గర మోసపోకుండా జీడిపిక్కలు కొనుగోలు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో ఏడు మండలాలకు సంబంధించిన జీడిపిక్కల రైతులు, జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు, జీడిపిక్కల రైతులు దళారుల దగ్గర మోసపోకుండా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీడిపిక్కల రైతులకు ఒక వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జీడిపిక్కల రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం వీడీవీకేలు ద్వారా 100 మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు కొనేందుకు లక్ష్యం నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. జీడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని జీడి మామిడి పిక్కల తూకంలో రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతుల ఉత్పత్తులకు ఐటీడీఏ ద్వారా మార్కెట్‌కు పంపే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసిన జీడిపిక్కలు ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ పంపే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు ఐటీడీఏ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గిరిజన జీడిమామిడి తోటల రైతులకు పురుగు మందులు, యంత్రాలు సరఫరా చేయాలని రైతులు ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. యంత్రాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీడిమామిడి తోటల రైతులకు ఎరువులు పురుగు మందులు అదేవిధంగా తొలకరికి ముందు జీడిమామిడి మొక్కలు సరఫరా చేయాలని అదేవిధంగా ఏజెన్సీలో ఒక జీడిపిక్కల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కారం సురేష్, కె.భాస్కర్ రెడ్డి ప్రాజెక్ట్ అధికారికి తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో పిహెచ్ఓ కె.చిట్టిబాబు, ఉద్యానవన శాఖ సబ్ అసిస్టెంట్లు నూకరాజు, నాగరాజు, అబ్బాయి రెడ్డి, శోభన్ బాబు, జీడిమామిడి రైతులు, జీడి పిక్కల ప్రాసెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ కార్డులకు దరఖాస్తుల చేసుకోవాలని రంపచోడవరం ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఎన్.వి. సత్యనారాయణ కోరారు. రంపచోడవరం మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం బిఎల్ఓ లతో ఓటరు కార్డులు నమోదుపై డిప్యూటీ తాసిల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ రంపచోడవరం మండలం పరిధిలోని 43 మంది బిఎల్ఓలు వారి పరిధిలో 18 సంవత్సరాల నిండిన యువతీయు వకులకు ఓటరు కార్డుల నమోదుకు దరఖాస్తులు సమర్పించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని 43 మంది డిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాలు నిండినవారిని గుర్తించి ఓటరు నమోదుకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జిలానీ, బిఎల్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో సోము వీర్రాజు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని గురువారం ఎమ్మెల్సీ అభివృద్ధి సోము వీర్రాజు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ప్రభుత్వం ప్రకటించిన అదనపు సహాయం వినియోగించుకోవాలి - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** గతంలో ఇల్లు మంజూరు అయ్యి ఆర్థిక సమస్యలు కారణంగా నిర్మాణం పూర్తి కాని ఎస్సి, ఎస్టి, బిసి గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వం ప్రకటించిన అదనపు సహాయంతో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ లబ్ధిదారులకు తెలిపారు. గురువారం సాయంత్రం ఈ అంశంపై జిల్లా కలెక్టర్ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ద్వారా యాప్‌లో సర్వే చేయించాలని చెప్పగా వెంటనే బోడసకుర్రు గ్రామం వెళ్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సర్వే మొదలుపెట్టించి యాప్ పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మండలంలో మొత్తం 617 మంది లబ్ధి పొందే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ వెంకటేష్, భువన పాల్గొన్నారు.

## 'మావో' చర్యలకు నిరసనగా గిరిజనులు ర్యాలీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పోతవరం గ్రామంలో గిరిజనులు, విద్యార్థులు మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మావోయిస్టుల అరాచకాలను ఎండకడుతూ నినాదాలు చేశారు. మావోయిస్టులు ఇంతకుముందు వారు చేసే అరాచకాల వల్ల అభివృద్ధి కుంటుపడగా, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం చొరవతో అభివృద్ధి ముందుకు వెళుతుందని గ్రహించిన ప్రజలు మావోయిస్టు కార్యకలాపాలు వద్దు అని నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి మాకు ముద్దు అని నినాదాలు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పాఠశాలలు, వైద్యశాలలతోపాటు బస్ సర్వీసులు, ఉచిత బస్ సర్వీసులు మారేడుమిల్లి నుంచి పాతకోట వరకు రావడం అనేది ప్రభుత్వ చొరవతోనే జరిగిందని తెలిపారు. అదేవిధంగా సిమెంట్ రోడ్లు వేసి గుంటలు పడిన రోడ్లను బాగు చేస్తూ గిరిజనులు కష్టాలను ప్రభుత్వం మాత్రమే తీరుస్తుందని నినదించారు. వీటివల్ల మాత్రమే ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వస్తుందని, అరాచక శక్తుల ఆగడాల వలన, మావోయిస్టులు హింసాత్మక ఘటనలు వలన ఎటువంటి ఉపయోగం ఉండదని గిరిజనులు గ్రహించి నిరసన ప్రదర్శన నిర్వహించారు.

# డిగ్రీ కళాశాలలో చరిత్రపై జాతీయ సెమినార్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్రపై గురువారం జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వసుధ ఆధ్వర్యంలో చరిత్ర విభాగము అండ్ రాజనీతి శాస్త్ర విభాగము వారి సంయుక్తంగా జాతీయ సెమినార్ ను నిర్వహించడం జరిగింది. హిస్టరీ ఆఫ్ ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ (ప్రాచీన, మధ్యయుగ, మరియు ఆధునిక) అను అంశంపై జరిగిన ఈ సెమినార్‌కు పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని వారి పరిశోధన పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.కృష్ణ, మంగళగిరి నుండి వర్చువల్‌గా హాజరై ఇంత గొప్ప సెమినార్ నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్‌ను, అధ్యాపకులను, విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ సెమినార్‌కు చరిత్ర విభాగం అధ్యాపకురాలు సునీత కన్వీనర్‌గా, ఆంగ్ల అధ్యాపకులు చక్రవర్తి కోఆర్డినేటర్‌గా వ్యవహరించడం జరిగింది. రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగము నుండి కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బాబ్జి ఆధ్వర్యంలో నలుగురు అధ్యాపకులు, 50 మంది విద్యార్థులు వారి కళాశాల బస్సు మీద ఈ సెమినార్‌కు హాజరు కావడం జరిగింది. ఇంత దూరం నుంచి సెమినార్‌కు వచ్చిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసుధ ప్రశంసించి, అధ్యాపకులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. బి.శ్యామ్ మోహన్ దేవిడ్‌రాజు (ఆన్‌లైన్) ప్రారంభ ఉపన్యాసం చేశారు. డా. హెచ్.కె. సులేమాన్ ఖాన్, డాక్టర్ సిహెచ్. మధుసూదన్ రావు, డాక్టర్ సుదర్శన్ (ఆన్‌లైన్), డాక్టర్ బి. ప్రసాద్ రెడ్డి (ఆన్‌లైన్), డాక్టర్ వి.రమేష్ బాబు, డాక్టర్ ఎన్.జె.పద్మాకర్ బాబు ఆఫ్‌లైన్ రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల అందరి కృషితో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి





## – రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం మండలం కాకవాడ గ్రామంలో ఘనంగా హిందూ ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ మన సంప్రదాయలు, సంస్కృతులను కాపాడుకోవాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం మండలం కాకవాడ గ్రామంలో కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాకవాడ, తున్నూరు, వేములకొండ, రాకోట, చెలకవీధి, తిరుగటి రాళ్ళు, పీరుకొండ, లంకపాకలు, కొయ్యలగూడెం, మర్రివాడ, చిలకమామిడి, దార్లవలస, అకూరు తదితర గ్రామాల నుంచి వేలాది మంది గిరిజనులు తరలివచ్చారు. తొలిత గిరిజనలు ఆయనకు డప్పు వాయిద్యాలతో, హారతులు పట్టి పూలమాలలు వేసి, గిరిజన కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కంబాల శ్రీనివాసరావు కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశం విశ్వ గురువని అన్నారు. మన పూర్వీకులు, పెద్దలు మనకిచ్చిన కట్టుబొట్టు, మన పుట్టుక, సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరం వాసులు మర్చిపోకుండా కొనసాగించాలన్నారు. మతం అంటే జీవన విధానమని, కానీ మతాన్ని దేవుడి కింద మార్చి రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అన్న తమ్ముళ్లలా కలిసి ఉంటున్న మనమధ్య చిచ్చు పెట్టి విడతీయాలని చూస్తున్నారన్నారు. దేవుడు ఒకటే ఉంటారని, అవి పంచభూతాలుగా ఉంటారన్నారు. ప్రతీఒక్కరు దీనిని గుర్తించాలన్నారు. మన దేశ ప్రాముఖ్యత, గొప్పతనాన్ని విదేశీయులు సైతం ఆచరిస్తున్నారని, మనం మట్టుకు గుర్తించలేక పోతున్నామన్నారు. మతం మార్పిడిని వ్యతిరేకించాలని, మన ధర్మాన్ని ఎప్పటికప్పుడు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, కాకవాడ సర్పంచ్ కొమరం పండు దొర, విండేల సామయ్య, బచ్చుల జంగమయ్య, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, బొగ్గుల కాటం రెడ్డి, పరిశిక ప్రకాశరావు, కొమరం పండు దొర, రామసేన సభ్యులు బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, పసల గణేష్, అర్జున్, కరణం కోటేశ్వరరావు, పెనుగంటి సురేష్, కందిగట్ల మూర్తి, అంబటి ప్రసాద్ పాల్గొన్నారు.

# మొల్ల జయంతి వేడుకలు సందర్భంగా ఘన నివాళి - జెసి చిన్న రాముడు



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** గురువారం కలక్టరేట్‌లో తొలి తెలుగు కవితా రచయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ... కవయిత్రి మొల్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించడం జరిగిందన్నారు.

ఈమె రచించిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు. మొల్ల రామాయణం ఆరు కాండాలలో 871 పద్యాలతో రచించడం జరిగిందనీ, ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతిగా పేర్కొన్నారు. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా తెలుగులో వ్రాయబడిన అనేక రామాయణాలలో మొల్ల రామాయణం చాలా సరళమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ వో టి సీతారామ మూర్తి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, కలక్టరేట్, ఇతర శాఖల అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఫుడ్ కమీషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ పర్యటన





**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** గురువారం తూర్పు గోదావరి జిల్లాలో ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ పర్యటించారు. కొవ్వూరులో పలు స్కూల్‌లు, రేషన్ షాపులు సందర్శించారు. అనపర్తి గాంధీనగర్, సునందపేట, ఇందిరానగర్, షారోనుపురం టీటీడీ కళ్యణ మండపంలో అంగన్వాడీ సెంటర్ సందర్శించారు. స్టాక్ రికార్డులు సరిగ్గా నిర్వహించకపోవడంపై సీడీపీఓ మరియు సూపర్‌వైజర్‌లకు మెమో ఇవ్వమని ఐసీడీఎస్ పీడీ కే.విజయ కుమారిని ఆదేశించారు. లక్ష్మీ నర్సాపురంలో డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం హాస్టల్‌ను, అనపర్తిలోని జెడ్పీ హైస్కూల్‌నుసందర్శించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ ప్రకారం ఆహారం పెట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తో కలిసి భోజనం చేసి ఆహార లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. అనపర్తి ఏరియా హాస్పిటల్‌లో పిఎంఎంవివై పథకం గురించి అక్కడ రోగులకు, వారి సహాయకులకు అవగాహన కల్పించారు. హాస్పిటల్లో ఇచ్చే ఆహారంను తనిఖీ చేసి లోపాలను సరిచేయమని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.రాధిక, గిరిజన సంక్షేమ జిల్లా అధికారి కే.ఎన్.జ్యోతి, సాంఘిక సంక్షేమ అధికారులు, బిసి వసతి గృహాల అధికారులు, తూనికలు కొలతలు, జిల్లా ఆహార భద్రత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే కుటుంబ అభివృద్ధి

– ప్రధానోపాధ్యాయులు కనితి శేఖర్




**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనీతి శేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరేందుకు కష్టపడి చదవాలని, చదువు ద్వారా మాత్రమే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత చదువులు చదువుకోవడానికి పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని వివరించారు. విద్యార్థులు వారి వారి ఇష్టాలను బట్టి తగిన సబ్జెక్టును ఎంచుకొని అందులో ఉన్నతంగా రాణించడానికి కృషి చేయాలని తద్వారా గౌరవప్రదమైన గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు పదో తరగతి పరీక్షల్లో అనుసరించవలసిన మెలుకువల గురించి వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్ కుమార్, రవి, స్వరాజ్యలక్ష్మి, బాబు, లక్ష్మి, హాస్టల్ వార్డెన్ పవన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరు టన్నులు రేషన్ బియ్యం స్వాధీనం



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రావులపాడు గ్రామ పరిధిలో ఆరు టన్నులు రేషన్ బియ్యన్ని స్వాధీనం చేసుకున్నారు రావులపాలెం పోలీసులు. రావులపాడు నుండి పొడగట్లపల్లి వెళ్లే దారిలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న వేన్ ను ఎస్సై ఎన్.రాము ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఆరు టన్నులు రేషన్ బియ్యంను, వాహనంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు.

# ర్యాలీలో ఘనంగా జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ర్యాలీ గ్రామంలో సాంగ్ అఫ్ జాయ్ స్కూల్ నందు ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక సైన్స్ ప్రాజెక్ట్‌లు చేశారు. నేషనల్ సైన్స్ డే – 2025 సందర్భంగా ఈ కార్యక్రమాన్ని స్కూల్ యాజమాన్యం నిర్వహించారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌లను చూసి స్కూల్ డైరెక్టర్ పిఎస్ రెడ్డి జయపాల్ విద్యార్థుల ప్రతిభను మెచ్చి వారికి బహుమతులు అందజేసి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంగ్ అఫ్ జాయ్ స్కూల్ కరెస్పాండంట్ ప్రవీణ్ పలనాటి, హెచ్‌ఎం గ్రేస్ సుష్మ, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రతి నెల మూడోవ శనివారం స్ఫూర్తి దాయకంగా నిలిచేలా స్వచ్ఛత కార్యక్రమాలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ లక్ష్యంగా రాష్ట్ర క్షేత్ర స్థాయిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ప్రతి నెల మూడోవ శనివారం స్ఫూర్తి దాయకంగా నిలిచేలా స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం క్షేత్ర స్థాయి అధికారులకి "స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ" కార్యక్రమం చేపట్టడం పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సూచనలు జారీ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో మార్చి 15 వ తేదీ స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతోందని తెలియ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణా, స్వచ్ఛత గ్రామ సభలు, ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం, గృహ సోక్ పిట్స్ కంపోస్ట్ పిట్‌ల నిర్మాణం & నిర్వహణ, పర్యవేక్షణా, నివేదికలు ఎప్పటి కప్పుడు అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో జిల్లా నీటి యాజమన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమన్వయ కర్తగా పర్యవేక్షణా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వ్యర్థాల విభజన మరియు కంపోస్టింగ్ నిర్వహణలో గృహ భాగస్వామ్యాన్ని నిర్ధారించుకోవడం ద్వారా స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ కార్యక్రమం విజయవంతం చేయడంలో ఎంపిడివోలు కీలక బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ఆయా క్షేత్ర స్థాయిలో నిర్వహించే క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చెయ్యాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి ఏ. నాగ మహేశ్వర రావు, క్షేత్ర స్థాయిలో మండల అధికారులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఛండీహోమంలో పాల్గొన్న భక్తులు



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు గురువారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**- పాల్గొన్న ఎడిఏ దైవకుమార్**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఎడిఎ నల్లి దైవకుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ తెలుపుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిపంటలు ఆశించే తెగులు, పురుగుల గురించి వివరించారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ, శత్రు పురుగుల సంహరణతో పాటు, మిత్ర పురుగుల సంరక్షణ అవసరం అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసిన కషాయాలు వాడడం ద్వారా అత్యంత విషపూరితమైన పురుగుల మందులు వాడకం తగ్గించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆదిరెడ్డి రామకృష్ణ, కూరాకుల వెంకట పాపారావు, నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్ర బాప్టిస్టు చర్చిలో వైద్య శిభిరంకు 200 మందికి కంటి పరీక్షలు



**సామర్లకోట, మేజర్‌న్యూస్** : సామర్లకోట లోని ఆంధ్ర జూబ్లీ బాప్టిస్టు చర్చిలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాప్టిస్ట్ సంఘ ఆధ్వర్యంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సంఘ కాపరి రెవ. డా. బి కిరణ్ కుమార్, సంఘ అధ్యక్షులు బిఎస్ వందనంలు ప్రార్ధనలతో ప్రారంభించారు. శ్రీకరణ్ ఆసుపత్రి కంటి వైద్యులు డా. కె భవాని బృందం చే ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ నేత్ర చికిత్స శిబిరంలో 200 మంది ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 30 మందిని ఆపరేషన్లకు వైద్యులు ఎంపిక చేశారు. ఎంపికైన ప్రజలను కాకినాడలోని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా ఆపరేషనన్లు నిర్వహించనున్నట్టు వైద్యులు భవాని చెప్పారు. కాగా ఈ వైద్య శిబిరంలో సంఘ అధ్యక్షులు బిఎస్ వందనం, ఐఈ జీవన్ కుమార్, పి సత్యనారాయణ అందుగుల రాధాకృష్ణ, టి అమర్ కిరణ్, డా. సూరిబాబు, అందుగుల వీర్రాజు, శ్రీకిరన్ ఆసుపత్రి టెక్నీషియన్స్, సిబ్బంది ఈశ్వరి, శంకర్, శివ గణేష్, సూర్యకుమారి, హైనా, హైమావతి, సునీత, అశ్విని, సత్య, తదితరులు పాల్గొని సేవలను అందించారు.

## ఇంటింటికి ఆహ్వానం పలికిన టీటీడీ పాలకమండలి

**ఈనెల 15న అమరావతిలో జరిగే శ్రీనివాస కళ్యాణంకు ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, గవర్నర్‌కి, చీఫ్ జస్టిస్ కి మంత్రులకు అమరావతిలోని ఇంటింటికి ఆహ్వానం పలికిన టీటీడీ పాలకమండలి**



**అమరావతి, మేజర్ న్యూస్** : రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో గల శ్రీవారి ఆలయంలో ఈ నెల 15వ తేదీన శ్రీనివాస కళ్యా ణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. అ ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గవర్నర్, చీఫ్ జస్టిస్, మంత్రులు, ఎమ్మెల్యేలకు టిటిడి పాలకమండలి సభ్యులు అమరావతి గ్రామాల్లోని ప్రజలందరికీ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని 28 గ్రామాలకు రైతులు ప్రజలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన టిటిడి పాలక మండలి చైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, పనబాక లక్ష్మి, తదితర బోర్డు సభ్యులు హాజరై శ్రీనివాస కళ్యాణం కనులారా వీక్షించి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతారని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మంత్రులు నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, వేగుళ్ల జోగేశ్వరరావు, బండారు సత్యానందరావు, ఆరు మిల్లి రాధాకృష్ణ, బేబీ నాయన, యనమల దివ్య, వనమాడి కొండబాబు, భాష్యం ప్రవీణ్, వేమిరెడ్డి శాంతి, రెడ్డమ్మ, కళా వెంకట్రావు, విష్ణుకుమార్ రాజు, పూసపాటి అతిధి, కొణతాల రామకృష్ణ, భాష్యం ప్రవీణ్ తదితర లకు ఆహ్వాన పత్రికలు అందించారు.

## పిసి, పి& డిటి చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు

**- ఆర్డీఓ కె.శ్రీరమణి**



పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ : పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో గురువారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన డిప్యూటి డిఎం & హెచ్‌ఓ డా.పి.సరిత ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి, పి& డిటి) పై ఎస్.డి.ఎల్.ఎం.ఎం.ఏ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి తెలుపుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 & 1996 అమలుపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితర సంబంధిత వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు.

డిప్యూటీ డిఎం & హెచ్‌ఓ డా.సరిత తెలుపుతూ పెద్దాపురం డివిజన్‌లో 40 స్కాన్ సెంటర్లు ఉన్నాయని, వాటిలో 11 స్కాన్ సెంటర్లు ఉన్నాయని, రెండు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎల్.అనూషరాయ్, డా.పి.సత్యవంశీ, ఎన్‌జిఓ సభ్యులు సత్య రవికుమార్, పల్లా వాసవి, జ్యోష్న (ప్రిన్సిపాల్ శ్రీ ఆర్కా స్కూల్), వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులారా
# మరో పోరాటానికి సిద్ధం కండి.. మీ వెంట మేముంటాం..

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



**కూనవరం, మేజర్ న్యూస్ :** సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పోలవరం ముంపు మండలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కూనవరం లోని గిన్నెల బజార్లో పర్యటించిన ఆయనతో ముంపు బాధితులు మాట్లాడుతూ పోలవరం వల్ల ప్రతి ఏడాది మునుగుతూ నరక యాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. 2022గోదావరి సర్వం కోల్పోయామని అన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్యాకేజీ ఇవ్వడం లేదని అన్నారు. ఒక బాధితం మహిళ మాట్లాడుతూ ఇటీవల కాలంలో తమ గ్రామంలో ఇళ్ల సర్వే సంబంధించి తమ ఇళ్లకు అంచనా వేసి 7.50 లక్షలు వస్తాయని కాని ఇప్పుడు ఆ ఇంటికి 13 లక్షలైన ఇల్లు కట్టలేమని ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు ఎర్ర జెండా ముంపు బాధితుల పక్షాన ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ముంపు బాధితులను ముంచి పోలవరం ప్రాజెక్ట్ కడతామంటే సీపీఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ముందు పునరావాసం ఆ తర్వాతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మించాలని అన్నారు. ప్రాజెక్ట్ వల్ల గ్రామాలు, పొలాలు రెండు దెబ్బ తింటున్నాయని కాని కొన్ని గ్రామాల్లో ఇళ్లకు, కొన్ని గ్రామాల్లో పొలాలకు పరిహారం ఇచ్చి గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం చేతులు దులుపుకున్నాయని అన్నారు. 2013చట్టం ప్రకారం మూడు రెట్లు ఇవ్వాలని అన్నారు. మునక మండలాలలో 3 వేల మందిని తొలగించారని అన్నారు. 41కాంటూరు, 45 కాంటూరు అనే లెక్కలు కాకుండా కాంటూరు తో సంబంధం లేకుండా ప్రతి నిర్వాసితుడికి ప్యాకేజీ ఇచ్చి నిర్వాశితులకి న్యాయం చేయాలని అన్నారు. ఎంతో విలువైన భూములు తీసుకొని 2006లో 1లక్ష 15 ఇచ్చారని ఇపుడు 10 లక్షలు ఇస్తూ ముంపు ప్రాంత ప్రజలను అన్యాయం చేయడం ప్రభుత్వాలకు తగదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. తాజా సర్వేలు చేయించి ప్రతి నిర్వాశితుడికిన్యాయం జరిగేలా ప్రభుత్వం చేయాలని లేకుంటే నిర్వాసితుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నమ్ రాజులు, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, ఎంపీటీసీ జయసుధ, సర్పంచ్ బొగ్గ వెంకమ్మ, వి. ఆర్ పురం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, కర్నాటి శ్రీనివాసరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, గడ్డిపాటి షణ్ముకేశ్వరావు, ధర్మయ్య మడెం బాబు,తమ్మయ్య,సుమన్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా
# మెగా రక్తదాన శిబిరం..




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** జాతీయ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ గురువారం ఏర్పాటు చేశారు.ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ మోర్త వెంకటేష్,యోహానులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని,ఈ రక్తదాన శిబిరం వల్ల రక్తం అవసరమైన వారికి వెంటనే అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో వైద్యులు సౌమ్య, రమేష్,ల్యాబ్ టెక్నీషియన్లు త్రిమూర్తులు,మధు,రవి,సౌజన్య, శ్రీను,గణేశులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలను ఎమ్మార్వో దృష్టికి
# తీసుకువెళ్లిన నిర్వాసితుల బృందం



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం సచివాలయం పరిధిలో ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్‌లో 250 పేర్లు నమోదు కాకపోవటంతో నిర్వాసితులు స్థానిక ఎమ్మార్వో ని గురువారం నాడు కార్యాలయంలో సమస్యను వివరించారు. ఎమ్మార్వో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ నిర్వాసితులలో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి భాస్కరరావు పారి సోమయ్య ఉమా రాము సూర్యచంద్రరావు లంబు శ్రీను పోడియం అప్పారావు జి మోహన రావు పాల్గొన్నారు.

# టేక్ ప్లాంటేషన్ పరిశీలించిన
# డిఎఫ్ఓ రవీంద్ర దామా



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి అటవీ రేంజ్ పరిధిలోని 1965 నాటి టేక్ ప్లాంటేషన్ డిఎఫ్ఓ రవీంద్ర దామా గురువారం పరిశీలించారు. బడదనాం పల్లిలో 1965, 1966, 1967 నాటి పరిపక్వతకు వచ్చిన 47 హెక్టర్ల టేక్ వనాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వేసవిలోఅగ్ని ప్రమాదాలు జరుగకుండా తగ్గు జాగ్రత్త లు తీసుకుంటున్నామన్నారు. డివిజన్ పరిధిలో 2,62లక్షల హెక్టర్లలో అటవీ ప్రాంతం ఉన్నట్లుఈ ఏడాది4.4 లక్షల వివిధ రకాల నర్సరీమొక్కలు పెంచుతున్నట్లు డిఎఫ్ఓ తెలిపారు.

ముఖ్యంగా తెల్ల మద్ది, నల్ల మద్ది, ఏగిస తదితరజాతుల మొక్కలు నాటి అడవిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చిన రైతులు పంటలు పండించుకుని జీవించుటకే తప్ప అందులో చెట్లు పెంచి నరకడం గాని మట్టి తరలించడం గాని చేస్తే ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం బాధ్యులు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సబ్ డిఎఫ్ఓ సుబ్బారెడ్డి, ఎఫ్ ఆర్ ఓ ఉషారాణి, ఎఫ్ఎస్ఓ రాము, ఎఫ్‌బిఓ నాగేశ్వరరావు, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు .

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులకు
# కిట్లు పంపిణీ



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సామర్లకోటలో గురువారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేశారు. కడప జిల్లా పులివెందులలో జరగనున్న 34 సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు ఎంపిక జరిగింది.

ఈ సందర్భంగా క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి నిమ్మకాయల కిరణ్, కొండపల్లి శ్రీనివాసరావు, కోచ్ మురళి కుమార్ పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు
# "భవిత" కేంద్రాలు బాసటగా నిలుస్తున్నాయి



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** శరీరంలో అవయవాలు లోపించి, నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దివ్యాంగ పిల్లలకు భవితా కేంద్రాలు బాసటగా నిలుస్తున్నాయని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన అధ్యక్షతన గురువారం పారా సమగ్ర ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు భవిత దివ్యాంగుల పాఠశాల నందు దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకు కేర్ గివెర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల కో ఆర్డినేటర్ బడుగు మహిమారావ్ మాట్లాడుతూ చిన్నారుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తూ వారి పనిని వారు చేసుకుంటూ వాళ్ల కాళ్ళ మీద వారే నిలబడి కాలకృత్యాలు తీర్చుకునే శిక్షణను తెలియజేయాలన్నారు. అలాగే వారి జీవితంలో మనోధైర్యాన్ని కలగజేస్తూ ముందుకు సాగే విధంగా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల హక్కుల ఆక్టివిస్ట్ బడుగు సుబ్బాయమ్మ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన హక్కులు, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. మండల ఎంఈఓ 1 బి అప్పాజీ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఉపయోగపడేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టి టీచర్ విజయ్ కిరణ్, ఆలమూరు బ్లాక్ కోఆర్డినేటర్ జి దుర్గా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలం సర్వసభ్య సమావేశం

– మండలంలోని ఐదు గ్రామాలకు ట్రాక్టర్లు పంపిణీ



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో,ఎంపీడీవో డి. సూర్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ మండలంలోని ఐదు గ్రామాలకు పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్లు ఇవ్వడం జరిగిందని, మండలంలోని ఎవరైతే ఎస్సీ రైతులు ఉన్నారో,ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు బరకాలను, డ్రమ్ములను అందజేయడం జరిగిందని, అగ్రికల్చర్ లో భాగంగా చిన్నకారు రైతులు ఎవరైతే ఉన్నారో వారిని అగ్రికల్చర్ అధికారి గుర్తించి ఆయా గ్రామాలకు కొత్త విధానాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వెలుగు సిబ్బందికి అక్షర భారత్ కార్యక్రమం ద్వారా కిట్లు, గౌరవ వేతనంగా 400 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ఎర్రవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ ప్రమాదవశాస్తూ చనిపోయిన వ్యక్తికి 50 వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా రావడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి,సాదిలోవరాజు, తాహసిల్దార్ కుసరాజు, ఎంఈఓ అబ్బాయి,విద్యుత్ శాఖ ఏఈ గోదావరి సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు,గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.